ఏయూకి మంచి రోజులు

విశాలాంధ్ర - విశాఖ: గత ఐదు సంవత్సరాలుగా ఏయూ ఉపకులపతి పీవీజీడీ ప్రసాద్ రెడ్డి అక్రమాలు, అవినీతితో ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అయిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మంచి రోజులు వచ్చాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) విశాఖ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూలో జరిగిన అవినీతిపై కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారణ జరిపించి ప్రసాద్ రెడ్డిని అరెస్ట్ చేయాలని కోరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తొలగించిన కోర్సులను తిరిగి ప్రారంభించాలని, స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించి నష్టపోయిన టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని తెలిపారు. ఇక నుండి ఎటువంటి రాజకీయ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తుకు మంచి మార్గం చూపుతూ ఆంధ్ర యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు.

కన్వెన్షన్ సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లిలో కన్వెన్షన్ సెంటర్ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు శుక్రవారం పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విజయసాయి రెడ్డి నిధులు రూ.2 కోట్లు, వి.యమ్.ఆర్.డి.ఎ నిధులు రూ.2.60 కోట్లుతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. ప్రస్తుతం బ్రిక్ వర్క్ పనులు జరుగుతున్నాయని, వాటిని పరిశీలించి, నాణ్యత పాటించి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని వి.యమ్.ఆర్.డి.ఎ అధికారులకు సూచించనట్లు తెలిపారు. కార్యక్రమంలో డి.ఈ పట్నాయక్, మార్కెటింగ్ డైరెక్టర్ అయిత యర్రయ్య, దువ్వి అప్పారావు, గంట్ల నర్సింహమూర్తి, చేవ్వేటి జల్లు బాబు, పువ్వాడ త్రినాథ్, కంచిబోయిన సంతోష్, వేణు, భాగ్యలక్ష్మి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభోపేతంగా అప్పన్న నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

అక్రమ నిర్మాణాల్లో జోన్ 8 ప్రథమ స్థానం....!

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ జోన్ 8లో జెడ్‌సి, ఏసిపి, టి.పి.ఓ పర్యవేక్షణ లోపం వల్ల జోరుగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని అందువల్ల అక్రమ నిర్మాణాల్లో జోన్ 8 ప్రథమ స్థానంలో ఉండటంలో సందేహం లేదనిపిస్తోంది. విరాట్ నగర్, బాజీ జంక్షన్ ప్రధాన రహదారితోపాటు చుట్టు ప్రక్కల సింగల్ యూనిట్ అనుమతులతో డబల్ యూనిట్, నిర్మాణం అనుమతులకు మించి అదనపు అక్రమ నిర్మాణం జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన అధికారులే దగ్గరుండి మరి అక్రమ నిర్మాణాన్ని కొనసాగించుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపారు. దేవస్థానం అనుమతులు లేకపోయినా ఈ నిర్మాణాన్ని కొనసాగించారు. గెడ్డ వాగు ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మాణం కొనసాగింపు జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

ఆర్ఎస్‌డిపి అప్పలనర్సింహారాజుకు సన్మానం

విశాలాంధ్ర - పద్మనాభం: సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు విజయం సాధించడంలో కృషి చేసిన మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పలనర్సింహారాజును పాండ్రంగి గ్రామ పెద్దలు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయుకులు రామరాజు, మహంతి అప్పలరమణ (శ్రీనివాస్), కోరాడ కృష్ణ, పిన్నింటి సారథి, పిన్నింటి రమణ, పిన్నింటి వెంకటరావు, బొబ్బిలి సంతు, కర్రి ప్రేమ్, తాటిపూడి కృష్ణ, టి.సన్యాసిరావు, కామరాజు, శేఖర్, పాలూరి కృష్ణ, బత్తిన పెంటయ్య, చిన్నయ్య, అభిరామ్, దొంతల రాజేష్, బంక పెద్దినాయుడు, కోన గణేష్ బాబు, కోన బాలు, కే.రమణ, పల్లంటి పాపారావు, వెన్ని అప్పలరాజు, వెన్ని బంగారునాయుడు, మధు, గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షల విభాగాన్ని పరిశీలించిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం పరీక్షల విభాగాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. పరీక్షల విభాగంలోని పలు విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించి, సర్టిఫికేట్ల జారీ, సిబ్బంది విధులను నిర్వహిస్తున్న విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా అభివృద్ధిచేసిన టాయిలెట్స్ బ్లాక్‌ని ప్రారంభించి, పరిశీలించారు. రిజిస్ట్రార్ వెంట డిప్యూటి రిజిస్ట్రార్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, సీపీ ఎ.రవిశంకర్

విశాలాంధ్ర - విశాఖ కలక్టరేట్: ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి జర్నలిస్టులు ఎంతో సహకరించారని, పొరపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని, వారి సహకారం మరువలేనదని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, సీపీ రవిశంకర్ పేర్కొన్నారు. ఎన్నికల జాబితా రూపకల్పన, సవరణ ప్రక్రియకు సంబంధించి అనేక కథనాలు ప్రచురించటం ద్వారా పొరపాట్లను సవరించేలా యంత్రాంగానికి మార్గదర్శకం చేశారని అన్నారు. వివిధ మార్గాల్లో జిల్లా యంత్రాంగానికి సహకారం అందించిన మీడియా మిత్రులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సజావుగా, విజయవంతంగా జరిగిన నేపథ్యంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జర్నలిస్టులు అందించిన సహకారాన్ని, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఎన్నో విధాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి యంత్రాంగం తరపున అనేక విధాలుగా కృషి చేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. చాలా మందికి హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించామని, ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సంజీవని నిధి ద్వారా అవస రమైన వారికి ఆర్థిక సాయం కూడా అందించామని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాల జారీ ప్రక్రియకు సంబంధించి పలు సమావేశాలు నిర్వహించి సానుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఇప్పటికే పలు దఫాలుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, జూలై 1వ తేదీ నుంచి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా అవకాశం కల్పించనున్నామని స్పష్టం చేశారు. ఆగస్టు నుంచి జర్నలిస్టుల హెల్త్ స్కీంకు సంబంధించి ప్రీమియం రెన్యువల్ కూడా చేస్తామని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియకు సంబంధించి కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. అలాగే జిల్లాకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టామని, దానిలో భాగంగా పెట్రోలియం ఔట్ లెట్లు ఏర్పాటు చేశామని వివరించారు. సీఎస్ఆర్ నిధులు సుమారు రూ.18 కోట్లతో కింగ్ జార్జి ఆసుపత్రిలో ఆధునిక వసతులు కల్పించామని, పలు అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రూ.10.82 కోట్లు విని యోగించి పలు వసతి గృహాల్లో ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆత్మీయ సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

మీడియా ప్రశంసనీయ పాత్ర పోషించింది

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో మీడియా ప్రశంసనీయ పాత్ర పోషించిందని, ప్రతినిధులు యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్ పేర్కొన్నారు. మీడియా కథనాలకు అనుగుణంగా అనేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మీడియా అనేక రూపాల్లో కథనాలను ప్రచురించిందని, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిందని ఉద్ఘాటించారు.

జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభించాయని, పరిశీలకులు ఇచ్చిన నివేదికలు కూడా సానుకూలంగా ఉన్నాయని గుర్తు చేశారు. పోలీస్ శాఖ నుంచి ఎప్పటికప్పుడు పలు చర్యలు చేపట్టామని, పెట్రోలింగ్ బృందాలు, స్ట్రైకింగ్ బృందాలతో శాంతిభద్రతలను పరిరక్షించామని సీపీ పేర్కొన్నారు. ఆత్మీయ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్, సీపీ, జాయింట్ కలెక్టర్ జర్నలిస్టులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు శేషశైలజ, అఖిల, సీతారామ మూర్తి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యార్థులు "గీతం రాయబారులు"

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను అంతర్జాతీయంగా గీతం పేరు ప్రఖ్యాతులను విస్తరింప చేసే గీతం రాయబారులుగా పరిగణిస్తామని విశ్వవిద్యాలయం గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశాలకు తిరిగి వెళుతున్న విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పట్టభద్రుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల కోసం ప్రణాళికాయతంగా చర్యలు తీసుకుంటోందని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతోందన్నారు. విద్యార్థులు దేశానికి, సమాజానికి ఉపయోగ పడేలా తమ మేధస్సును ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య, పరిశోధనల ద్వారా తమ దేశాలకు ప్రయోజనం కలిగించే మానవ వనురులుగా మారాలని కోరారు. గీతం అంతర్జాతీయ విద్యా వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.సి.కిషన్ మాట్లాడుతూ 25 దేశాలకు చెందిన 400 మంది విదేశీ విద్యార్థులు గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. ఏటా విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో తదనుగుణంగా సౌకర్యాలపై దృష్టి సారించామన్నారు.

భారతీయ సంస్కృతి, విద్యావిధానం పట్ల విదేశాలలో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఏడాది గీతం విశాఖ ప్రాంగణం నుంచి 51 మంది విదేశీ విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మశీ, లా, సైన్స్, పారామెడికల్ కోర్సులతో పాటు మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసుకున్నారని తెలిపారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో గీతం న్యాయ కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశన్ బాలు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

లోకేష్‌ను అభినందించిన గంటా రవితేజ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గంటా శ్రీనివాసరావు కుమారుడు, యువ నాయకుడు గంటా రవితేజ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన లోకేష్‌ను రవితేజ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. యువగళం పాదయాత్రతో ప్రజలకు దగ్గరైన లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారంతో మరింత చేరువవుతారని రవితేజ ఆకాంక్షించారు. ఉపాధి లేక అయో మయంలో ఉన్న రాష్ట్ర యువతలో ధైర్యం నింపేలాగా కొత్త ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర - భీమిలి: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మజ్జిపేట జడ్.పి.హెచ్ హైస్కూల్లో పిల్లలకు, తల్లిదండ్రులకు మ్యాజిక్ బస్సు ఆధర్యంలో పర్యావరణంపై అవగాహన కల్పించి బొమ్మలు వేయడం జరిగింది. ఇందులో బాగా బొమ్మలు వేసిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూలు ఇన్‌చార్జ్ బాలాజీ, స్కూల్ ఎస్ఎంసి లక్ష్మణరావు, సచివాలయం స్టాఫ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేశ్వరి, ఏఎన్ఎం రమణమ్మ, ఆశా వర్కర్ ఈశ్వరమ్మ, మ్యాజిక్ బస్సు ట్రైనింగ్ కం మోనిటరింగ్ ఆఫీసర్ దూడ రమేష్, టీం సభ్యులు శారదా, దుర్గ, రమ్య, రమణమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

పోరాటయోధుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చి మడమ తిప్పినా.. ప్రజలు మాత్రం మాట తప్పకుండా వైఎస్ జగన్‌ను గద్దె దించి తగిన విధంగా బుద్ధి చెప్పారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను అభినందించారు. డాబా గార్డెన్స్ సమీపంలో ఉన్న కృష్ణ గార్డెన్స్‌లోని ఆయన కార్యాలయంలో వంశీని కలిసి శాలువా కప్పి సత్కరించారు. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఒక యోధుడిగా ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవం నిలిపే విధంగా పోరాటం చేసి ప్రజా విజయం సాధించారన్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తనకు మంచి మిత్రుడని భవిష్యత్తులో ప్రజలకు మరింతగా సేవలను అందించాలని బి.వి.రామ్ ఆకాంక్షించారు.

అధికారుల నిర్లక్ష్యంతో గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్ మృతి

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డు అప్పన్న పాలెం సబ్ స్టేషన్‌లో అధికారుల నిర్లక్ష్యంతో గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్ మృతి చెందాడు. సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై పైనుండి కింద పడి జె.ఎల్.ఎం పులమరశెట్టి వెంకటరావు (45) మృతి చెందాడు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహావిశాఖపట్నం నగర పాలక సంస్థ
పత్రికా ప్రకటన

GVMC LAYOUT/APDPMS No.1086/0003/LP/BMLZ/2020/Rev1, తేది:14.03.2024

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/S వర్షిణి వెంచర్స్, సర్వే నెం.8/1, 5/1, 10/15, 14, 16/1, 15/1, 2, 3p, 4, 5, 6, 9/5, 14, 15 p, 16/1, 2, 3p, 4, 5, 14/2, 3, & 13/3 ఆఫ్ కాపులుప్పాడ, వార్డు సం. 4 జోన్-1, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం జిల్లాలో ఉన్న 99049.19 Sq.m (Ac.23.935 cts) మేరకు గల భూమిని లే అవుట్ ఆమోదం కోసం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయపు ఆన్‌లైన్ ఫైల్ GVMC - LAYOUT/APDPMS No.1086/0003/LP/BMLZ/2020/Rev1,లో పరిశీలన నిమిత్తం ఉన్నది.

కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తం ఎవరికైనా అభ్యంతరాలు/సూచనలు కలిగి యున్నయెడల ఈ ప్రకటన జారీ చేసిన రోజు నుండి 7 దినముల లోపు జీవీఎంసీ కార్యాలయమునకు వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల ఎట్టి అభ్యంతరములు/ సూచనలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియజేయడమైనది.

Sd/- కమిషనర్, జీవీఎంసీ, విశాఖపట్నం

గోతులతో జరభద్రం....

పాలకులు మేలుకోవాలి

ప్రభుత్వం మారింది ఇకనైనా సమస్యలు పరిష్కరించాలి

చెరువును తలపిస్తున్న రోడ్డు

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రజా ప్రభుత్వంలో సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ పాలకుల ధ్యేయం. మండలంలో అనేక చోట్ల రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది అనేక చోట్ల ప్రమాదాలకి పలువురు గురవుతున్నారు కొంతమంది మరణిస్తున్నారు కనీసం రోడ్లకు మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడింది.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను వచ్చే ప్రభుత్వం చేయకుండా ప్రజా సమస్యలు పోరాటానికి నడుం బిగించాలని అలాగే ప్రజలకి నిత్య అవసరమైన రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వంలో రోడ్లు పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎక్కడా కూడా కొత్త రోడ్ల మాట ఏమో కానీ పాత రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. ప్రభుత్వం మారిపోయింది ఇప్పటికైనా వచ్చిన ప్రభుత్వం పాత ప్రభుత్వం లాగా షాకులు పెట్టకుండా రోడ్డు పనులు పనులు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉదాహరణకు మండలంలో బీపీ కల్లాలు పరిధిలో 800 మీటర్ల రోడ్డును అధికారులు నాయకులు గాలికి వదిలేసారు అనేకమార్లు పలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించినప్పటికీ చివరికి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినా సరే ఏదో హడావిడిగా వచ్చి అంచనా వేసి వెళ్ళిపోయారు తప్ప పనులు మాత్రం ముందుకు సాగలేదు నిత్యం వేలల్లోవాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నప్పటికీ రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా మారుతున్న కూడా అధికారులు అయితే మార్పు లేదు ఇప్పటికైనా వచ్చిన కొత్త ప్రభుత్వం తక్షణమే పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

SBFC
ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
(పూర్వపు స్మాల్ బిజినెస్ ఫిన్ క్రెడిట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్ సం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చాకాల విలేజ్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (తూర్పు), ముంబై-400059

డిమాండ్ నోటీసు

ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత లైన మీరు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/తనఖాదారులు అనేకమార్లు విఫలమయ్యారు. దీంతో భారత రిజర్వు బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఈ కింద తెలిపిన సంబంధిత తేదీలలో మీ యొక్క ఎక్కౌంట్ నిరర్థక ఆస్తిగా (ఎన్‌పీఏ) వర్గీకరించడమైనది. పర్యవసానంగా ఎస్‌బీఎఫ్‌సీ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఏసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసీ యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింది రుణగ్రహీతలు/తనఖాదారులకు నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాలను ఒప్పందం రేటు వద్ద భవిష్యత్తు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలైనవాటితో కలిపి ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది. మాకు చివరిగా తెలిసిన చిరునామాలకు జారీ చేసిన ఈ నోటీసులు మీకు అందజేయబడక తిరిగి వచ్చినవి కావున దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా అటువంటివారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు/ ట్రస్టు చిరునామా & పేరు	డిమాండ్ నోటీసు & ఎన్‌పీఏ తేదీ	రుణఖాతా సం. & మొత్తం బకాయి	హామీగా పెట్టబడిన ఆస్తుల వివరాలు
1. కృష్ణారావు మాటూరు, 2. మాటూరుజయలక్ష్మి, ఇద్దరికీ చిరునామా : డోర్ నెం 36-6-4 వద్ద, రామారావు ఆస్పత్రి దగ్గర, కంచరపాలెం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్- 530008. ట్రస్ట్ పేరు: "ఇండియన్ రిసీవబుల్ ట్రస్ట్ 19-సిరీస్-3" తేదీ: 21-ఫిబ్రవరి-19	నోటీసు తేదీ : మార్చి 29, 2024 ఎన్‌పిఎ తేదీ : జూలై 10, 2023	రుణఖాతా సం. RHAHVIZ000069079 (PR00710437) రుణం మొత్తం : రూ.840000/- (ఎనిమిది లక్షల నలభైవేల రూపాయలు మాత్రమే) బకాయి మొత్తం : మార్చి 19, 2024 నాటికి రూ.929982/- (తొమ్మిది లక్షల ఇరవైతొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభైరెండు రూపాయలు మాత్రమే)	గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధి, కంచరపాలెం గ్రామ సర్వే సం.41/1 కింద గవర కంచరపాలెం వద్ద విద్యుత్ సర్వీస్ కనెక్షన్ సం.122200, మున్సిపల్ వాటర్ అసెస్‌మెంట్ సం. 13625, మున్సిపల్ అసెస్‌మెంట్ సం.65594సి, డోర్ సం.35-1-133/1 ఆధారంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 344 చదరపు అడుగుల కొలత ఆర్‌సిసి శ్లాబ్ ఇంటితోపాటు 38.33 చదరపు గజాలు లేదా 32.04 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత భూమి కలిగియున్న స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు ఈ కింది విధంగా: తూర్పు: ఈ ఆస్తి మరియు వద్దాది చలపతిరావు మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: డోర్ సం.35-1-132 ఆధారంగా ఉన్న ఇల్లు, పడమర: ఈ ఆస్తి మరియు వద్దాది వెంకట లక్ష్మి మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం: ఉమ్మడి దారి తర్వాత రోడ్డుకు దారి తీసే మున్సిపల్ రోడ్డు యొక్క తూర్పు వైపు డోర్ సం.35-1-133 గల ఇల్లు.

పైన పేర్కొన్నట్లు ఈ పరిస్థితుల్లో పై రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలలైన మీకు ఈ నోటీసు తేదీ నుంచి పైన ప్రస్తావించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటుగా 60 రోజులలో చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు మీరిన పిదప దిగువ సంతకందారు సర్ఫేసీ చట్టం సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించు ఇతర నిబంధనల కింద రుణగ్రహీతలు మరియు తనఖాదారులచే హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సహా హామీగా పెట్టిన ఆస్తులపై చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(13) కింద సెక్యూరిటీ క్రెడిటార్ యొక్క ముందస్తు రాతపూర్వక అంగీకారం లేకుండా పైన సూచించిన హామీగా పెట్టిన ఆస్తులను విక్రయం, లీజు లేదా మరో విధంగా బదలాయించుటనుంచి మీరు నిరోధించబడినారని దయచేసి మీరు గమనంలోకి తీసుకోవాలి.

తేదీ: 08-06-2024, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

మత్స్యకార భరోసా చెల్లింపులో ఇన్ని అడ్డంకులా

విశాలాంధ్ర - భీమిలి: మత్స్యకారుల వేట నిషేధ సమయంలో చెల్లించే మత్స్యకారుల భరోసా చెల్లింపులో గతంలో ఉండే వైసిపీ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించి మానసిక క్షోభకు గురిచేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మత్స్యకారుల భరోసాకు సంబంధించిన విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వ జీఓ ప్రకారం ప్రతీ ఏడాది ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు రెండు మాసాలు సము ద్రంలో మత్స్యకారుల వేట నిషేధ సమయంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెల్లరు కాబట్టి ప్రభుత్వం ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి 10 వేల రూపాయలు భృతి చెల్లిస్తుందని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో ఉపయోగించవలసిన ఆయిల్ సబ్సిడీ కార్డును ఉపయోగించలేదనే కారణంతో జిల్లాలో ఉన్న 2061 మంది మత్స్యకారులకు మత్స్యకారుల భరోసా నిలిపివేశారని అన్నారు. ఇది అధికారుల తప్పిదం కాదా..? అని ప్రశ్నిం చారు. డీజిల్ ధరలు అధికంగా పెరగడం, ప్రభుత్వ సబ్సిడీ 9 రూపాయలు అని చెబుతున్నప్పటికి 7-50పైసలు మాత్రమే ఇవ్వడంలాంటి కారణాలతో మత్స్యకారులు తక్కువ ధరకు వచ్చే డీజిల్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకారులకు భరోసా ఇవ్వడం జరుగుతుందని కానీ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఏ ముఖ్యమంత్రి అవలంభించని ద్వంద్వ వైఖరి వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిందని

అన్నారు. ఎందుకు మత్స్యకారులంటే అంత అలుసని గంటా నూకరాజు ప్రశ్నించారు. టార్గెట్ సబ్సిడీ డీజిల్ కార్డు వాడలేదనే కారణంతో మత్స్యకారుల కళాశీలకు రావలసిన భరోసాను ఆపడం సరికాదని దీనిపై మత్స్యశాఖ కమీషనర్, జాయింట్ డైరెక్టర్ పునరాలోచన చేయాలని కోరారు. అదేవిడంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోయే ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వం అధికారులకు తక్షణం ఆదేశాలు ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

విశాఖ, విజయనగరం జిల్లాల కలెక్టరేట్‌లలో అసైన్డ్ ఫైళ్లు స్వాధీనం చేసుకోవాలి

జనసేన నేత పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్రాలో వేల కోట్ల రూపాయల విలువ చేసే వందల ఎకరాల అసైన్డ్ భూములు జీవో 596 ముసుగులో కొట్టేసిన ఐఏఎస్‌లపై నిఘా పెట్టాలని, సంబంధిత ఫైళ్లు మాయం కాకుండా విశాఖ, విజయనగరం జిల్లాల కలక్టరేట్‌ల నుంచి అసైన్డ్ ఫైళ్లు స్వాధీనం చేసుకోవాలని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ డిమాండు చేశారు. శుక్రవారం పౌర గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుంభకోణం బయటకు వచ్చిన తరువాత మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మలు క్రింద స్థాయి అధికారులపై వత్తిడి తీసుకువస్తున్నారని, వారిపై నిఘా పెట్టాలని అన్నారు. జవహర్ రెడ్డి, మల్లిఖార్జునలది కడపకాగా, సాయికాంత్ వర్మ కర్నూలు జిల్లాకు చెందిన వారని, రాయలసీమకు చెందిన ఈ ముగ్గురు విశాఖలో భూములను దోచేశారని ఆరోపించారు. రాజశేఖర రెడ్డి ప్రభుత్వంలో జగన్ చేసిన క్విడ్ ప్రోకోకు సహకరించిన బీపీ ఆచార్య, ఎర్రా శ్రీలక్ష్మీ, శ్యామ్యూల్‌లు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక క్విడ్ ప్రోకో కు అవకాశం ఇవ్వకుండా నేరుగా జవహర్ రెడ్డి ద్వారా భూములు కొట్టేశారని ఆరోపించారు. జవహర్ రెడ్డికి ఆయన అనుయాయులకు విశాఖ, విజయనగరం జిల్లాల్లో 800 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ బదిలీ మల్లిఖార్జున,నాగలక్ష్మి లే అని ఆరోపించారు. జీవో రాకముందు రైతుల నుంచి ఒప్పందాలు కుదుర్చుకొన్న భూములకు అనుమతులివ్వడం ద్వారా, రైతులు లేని చోట సూమోటోగా బినామీల పేర్లు ఎక్కించి మల్లిఖార్జున వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ లావాదేవీల్లో తన వాటాగా వచ్చిన వందల కోట్ల రూపాయలతో బెంగుళూరు భూములు కొనుగోలు చేశారనే ఆరోవంచారు. మల్లిఖార్జున తన భార్య పేరు మీద బెంగుళూరు నంది హిల్స్ ప్రాంతంలో ఈ డీల్స్ చేశారంటూ అందుతున్న సమచారం పై ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు.విశాఖలో మల్లిఖార్జున చేతుల మీదుగా పది వేలకోట్ల రూపాయలకుపైగా విలువైన ప్రభుత్వ భూములు వైసీపీ నేతల పరమయ్యాయని, దసపల్లానుంచి హయగ్రీవ, సీబీసీఎన్‌సీ వంటి వివాదాస్పదన భూములను ప్రభుత్వంనుంచి విముక్తి చేసి ప్రైవేటు పరం చేసిన అప్రతిష్ట మల్లిఖార్జునపై వుందని

గుర్తు చేశారు. అసైన్డ్ భూములలోనే గాక ముదపాక భూముల విషయంలో కూడా మల్లిఖార్జున జలవిహార్ రామరాజుతో కుమ్మక్కై దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. విశాఖ బీచ్ లో ఎవ్వరికీ చెప్పకుండా. అనుమతులు లేకుండా మల్లిఖార్జున రెండు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి రెండో రోజే కొట్టుకుపోయిందని, దీనికి బాధ్యులెవరూ? ఆ నష్టం భర్తీ చేసేదెలా అని ప్రశ్నించారు. మే నెల 20 వ తేదీన విశాఖ విమానాశ్రయానికి వచ్చిన జవహర్ రెడ్డి కి సాటి ఐ ఏ ఎస్ అధికారి అయిన జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ డ్రైవర్ గా వ్యవహరించారని,తన డ్రైవర్ ను కారులోనుంచి దింపేసిన జవహర్ రెడ్డి భూలావాదేవీల గురించి మాట్లాడేందుకు సాయికాంత వర్మ ను డ్రైవింగ్ చేయమనగా ఆయన ఆ పని చేశారని ఆరోపించారు. జీవీఎంసీ కమీషనర్‌గా సాయికాంత్ వర్మ వచ్చిన తరువాత పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకొన్నారని, విశాఖ వాసులను ఎంతగానో బాధించిన ట్రైకూన్ జంక్షన్‌లో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కోసం ట్రాఫిక్ సమస్య సృష్టించింది సాయికాంత్ వర్మ అని అన్నారు. సిరిపురం జంక్షన్‌ను రెండు కోట్ల ఖర్చుతో నిరుపయోగంగా మార్చారని ధ్వజమెత్తారు. జీవీఎంసీ కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులో కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ కమీషన్లు ఇచ్చే వారికే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. అనకాపల్లి జిల్లా పరిధిలో సాయికాంత్ వర్మ భార్య పేరిట 12 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన అంశంపై ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండు చేశారు. వీరిద్దరిపై రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెట్టాలని, వీరి హయాంలో జరిగిన పనులు, తీసుకొన్న నిర్ణయాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

చిన్నారులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: చిన్నారులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గత మూడు వారాలుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చిన్నారులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో వారు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. మంచి అలవాట్లను, విలువలను చిన్నతనం నుండి అలవర్చుకోవాలని అన్నారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రముఖ పాత్రికేయులు ఎస్.చలపతిరావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వెంకట్రావు, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందం, చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాసు మనోహర్, సెంట్రల్ డిప్యూటీ లైబ్రేరియన్ నూకరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి తదితరులు ముగింపు సమావేశంలో మాట్లాడారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అతిథులను గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. అన్ని పోటీలలో ప్రతిభ కనబరిచిన సునీత, సంజన, జ్యోతిర్మయి, కుందన, సమత తదితరులను అంతా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ సమన్వయ పరిచారు.

కూటమి విజయంతో ఏయూకి మహర్దశ

టీడీపీ సీనియర్ నేత చోడె పట్టాభిరాం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి విజయంతో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆంధ్ర విశ్వ విద్యాలయానికి మహర్దశ రానుందని టీడీపీ సీనియర్ నాయకుడు చోడె పట్టాభిరాం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆంధ్రా విశ్వ విద్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఈ మేరకు సంబరాలు చేసుకుని కేక్ కట్ చేసి అందరకీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోనే పేరెన్నికగన్న చదువుల తల్లి ఆంధ్ర విశ్వ విద్యాలయం దేశానికి ఎందరో మహానుభావులను అందించి దేశ సేవలో తరిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అటువంటి ఉన్నత విద్యా నిలయాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ఉన్నత స్థానంలో నిలుపుతామన్నారు. ముఖ్యంగా విశ్వ విద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండరాదన్నారు. ఇప్పటికే ఉన్న నాయకుల విగ్రహాలను తొలగించి వాటి స్థానంలో సరస్వతి దేవి విగ్రహాలను ప్రతిష్టిస్తామన్నారు. ఇంతవరకు టీడీపీ సానుభూతిపరులను పలు ఇబ్బందులకు గురిచేసారన్నారు. ఈ కార్యక్ర మంలో 21వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు పీతల అమరేంద్ర, బొట్టా వెంకట రమణ, మూర్తి యాదవ్, శ్రీనివాస రెడ్డి, కాళ్ళ శంకర్, చిన్నిపిల్లి నరేంద్ర, ఖాదర్ యాసిన్ బాబా, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ విద్యార్థుల చిత్రకళ ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం చిత్రకళా విభాగంలో బిఎఫ్ఏ, ఎంఎఫ్ఏ చివరి సంవత్సరం విద్యార్థులు తమ కోర్సులో భాగంగా తయారు చేసిన వివిధ చిత్రాలు, శిల్పాలతో ఏర్పాటు చేసిన చిత్ర కళాప్రదర్శనను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శుక్రవారం ప్రారంభించారు. శివాజిపాలెంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఎంతో సృజనాత్మకంగా ఆలోచన చేస్తూ వైవిధ్యమైన మాధ్యమాలను ఉపయోగించి చిత్రాలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, విభాగాధిపతి సింహాచలం, పూర్వ ఆచార్యులు ఆచార్య వి.రమేష్, ఆచార్య మహేశ్వర దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీసీతో నాలుగేళ్లు భాగస్వామం పునరుద్ధరించిన సీగ్రామ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : సీగ్రామ్ రాయల్ స్టాగ్ మరొక నాలుగేళ్ల కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో తన సంబంధాన్ని విస్తరించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ తో క్రీడల అంతర్జాతీయ అభిమానుల వర్గంతో బ్రాండ్ కు గల నిబద్ధతను శక్తివంతం చేసింది. 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్ యుఎస్ఏలో జరిగే ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ తో అధికారిక మద్దతుదారుగా రాయల్ స్టాగ్ హోదాను విస్తరించిందన్నారు. బ్రాండ్ 2018 నుండి 2023 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగిందన్నారు. క్రికెట్ ఎల్లప్పుడూ రాయల్ స్టాగ్ కోసం కీలకమైన వినియోగదారులు నిమగ్నమవడానికి ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. ఐసీసీతో బ్రాండ్ సంబంధంపై, కార్తీక్ మోహీంద్ర, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా మాట్లాడుతూ రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ తన బ్రాండ్ సిద్ధాంతం 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని అనుసరించిందన్నారు.

ఐసీసీతో మా ఆనందకరమైన భాగస్వామాన్ని పునరుద్ధరించడానికి మేము సంతోషిస్తున్నాం ఎందుకంటే ప్రతి చోట క్రికెట్ ప్రేమికులకు 'లివ్ ఇట్ లార్జ్' అనుభవాన్ని అందచేయడాన్ని కొనసాగించడానికి బ్రాండ్ కు వీలు కల్పించిందన్నారు. అనంతరం ఐసీసీ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, అనురాగ్ దహియా మాట్లాడుతూ ఐసీసీ మరొక నాలుగేళ్ల వరకు రాయల్ స్టాగ్ తో తన భాగస్వామాన్ని విస్తరించడానికి ఆనందిస్తోందన్నారు.

ఇది విప్లవాత్మకమైన విజయం

బీజేపీ నేత వీరన్న చౌదరి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి జనసేన అభ్యర్థుల విజయానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరిని పార్టీ కార్యకర్తల అభినందించారు. ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరి విజయానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వీరన్న చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని బిజెపి జనసేన టిడిపి కూటమికి విజయం చేకూర్చారన్నారు. స్వతంత్ర పోరాటంలో ప్రజలు ఎలాగైతే ఒక్క తాటిపై నిలబడ్డారో, అదే రీతిలో ఈసారి ప్రజలంతా ఏకపక్షంగా కూటమి అధికారంలోకి వచ్చే విధంగా ఓటు వేసి నిరంకుశ పాలనకు చరమగీతం పాడారు అన్నారు .

అమేజాన్ ప్రైమ్ సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అమేజాన్ గత 15 నెలలుగా వివిధ ప్రైమ్ సభ్యత్వం ధరల ప్రణాళికలను పరీక్షిస్తోంది. అందువలన భారతదేశంలోని కస్టమర్స్ ఇబ్బందులు లేని, కస్టమర్స్ యొక్క షాపింగ్ ప్రాధాన్యతలకు అనుగుణమైన విజయవంతమైన షాపింగ్ అనుభవాన్ని పొందగలరు. వివధ కస్టమర్ అవసరాలకు సేవలు అందించే వివిధ సభ్యత్వ టియర్స్ మరియు ఆదాయం విభాగాలు ఉన్నాయి. తమ అవసరాలకు ఉత్తమంగా సరిపోయే ప్రైమ్ టియర్ ను అర్హులైన అమేజాన్ కస్టమర్స్ ఎంచుకోవచ్చు.

సరికొత్త చేరిక

అమేజాన్ ప్రైమ్ షాపింగ్ ఎడిషన్‌ను పరిచయం చేసింది. ఇది ఆండ్రాయిడ్ మొబైల్ యూజర్స్ కోసం రూ. 399 వార్షిక సభ్యత్వ ప్రణాళిక. కేవలం షాపింగ్ షిప్పింగ్ ప్రయోజనాలు కోసం మాత్రమే అన్వేషించే కస్టమర్స్ కోసం ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకించి పరీక్షించబడింది.

ప్రభుత్వ సేవలను దివ్యాంగ విద్యార్థులు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: దివ్యాంగులందరూ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను సద్వినియోపరుచుకోవాలని జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త బి.గీత పేర్కొన్నారు. సమగ్ర శిక్ష విశాఖపట్నం సహిత విద్యా విభాగం 2024-2025 విద్యా సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు మరియు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలం సహిత విద్యా విభాగం ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస్ రావు, ఐ.నాగమణి దుక్కవానిపాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త బి.గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులందరినీ పాఠశాలలో నమోదు చేయాలని వారిని మండల భవిత కేంద్రంలో ప్రభుత్వం అందచేస్తున్న ఫిజియోథెరపీ, ట్రాన్స్ పోర్ట్, ఎస్కార్ట్, గర్ల్స్ స్టైఫెన్డ్, వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి పరికరాలు, ఎమ్మార్ కిట్స్, ఇంటి వద్దనే విద్య వంటి వివిధ

సేవలు పొందగలరని తెలియజేశారు. తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భవిత కేంద్రంకు పంపించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి: 33/11 కెవి దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి ఏటికొప్పాక ఫీడర్ లైన్‌కు సంబంధించి మెయింటనెన్స్ (చెట్లు తొలగింపు) నిమిత్తం శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏటికొప్పాక గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ అన్నారు. అలాగే వ్యవసాయ పంపులకు విద్యుత్ సరఫరా ఉండదని దీనికి ప్రత్యామ్నాయంగా ఉదయం 4 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా చేయనున్నామని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడ గ్రంథాల యంలో వేసవి శిక్షణ శిబిరాలు కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం కార్యక్రమంలో ముఖ్య అతిథులు 75.వ.వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయ్, నడుపూర్ హెచ్ఎం శీనివాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో ప్రతి రోజు వచ్చి పుస్తకాలు చదివి, జ్ఞానం పెరుగుతుందని, తెలియని విషయాలు తెలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ అధికారి పి.వి.రమణ పాల్గొన్నారు.

హాస్టల్ భవనం పరిశీలించిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థినుల హాస్టల్ భవనాన్ని రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పరిశీలించారు. హాస్టల్‌లో నూతనగా అభివృద్ధి చేస్తున్న యూజీడీ వ్యవస్థను పరిశీలించారు. పనుల ప్రగతిని యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావును అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రార్ వెంట చీఫ్ వార్డెన్ ఆచార్య దుర్గారాణి, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లా గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలకు అభినందనలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: 87వ వార్డ్ పార్టీ కార్యాలయం నందు కూటమి కార్యకర్తలతో రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం జగన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సార్వత్రిక ఎన్నికలలో గాజువాక కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలుపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి కో కన్వీనర్ లక్కరాజు సోమరాజు, టీడీపీ వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు,ప్రగడ దానయ్య, డి.అప్పలనాయుడు, రమణ మూర్తి, వై.భాస్కర్ రావు, పీవీఎన్ మూర్తి, ఏటీఎన్ మూర్తి,బొట్టా అప్పలస్వామి, మజ్జి అప్పారావు, కదుపుట్ల శ్రీను, ప్రసాద్,కె. వెంకటరావు, దాలయ్య, కె.శ్రీను, రాజు, టీఎస్ మూర్తి, కె.సన్యాసిరావు, సూరిబాబు, సంజీవ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్ఎస్ రాజాలి సందర్శన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మ రాజేష్ పెంధార్కర్ సంధ్యా రావు పెంధార్కర్‌తో కలిసి తమిళనాడులోని అరక్కోణం వద్ద ఐఎన్ఎస్ రాజాలిని సందర్శించారు. అడ్మిరల్ కార్యాచరణ సంసిద్ధతను సమీక్షించారు. నౌకాదళ ఎయిర్ స్టేషన్ యొక్క మౌలిక సదుపాయాలు, పరిపాలనా సౌకర్యాలను పరిశీలించారు. వైస్ అడ్మ పెంధార్కర్ అధికారులు, నావికులు, సిబ్బంది పౌర సిబ్బందితో సంభాషించారు. గత సంవత్సరంలో వారి అంకితభావం అద్భుతమైన పనితీరును ప్రశంసించారు.